క్లుప్తంగా

గురుకుల విద్యార్థుల సత్తా


ఈ.వైష్ణవి (9.7), గురుకులం, చేవెళ్ల


ఎం.శ్రీలత (9.5), గురుకులం, చేవెళ్ల


కె.సాత్విక (9.3), గురుకులం, చేవెళ్ల


ఎం.శృతి (9.3), గురుకులం, చేవెళ్ల

మొయినాబాద్‌రూరల్: చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలను సాధించారు. మండల పరిధిలోని తోల్‌కట్ట సమీపంలో గల గురుకుల పాఠశాల విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ.వైష్ణవి 9.7 జీపీఏ, ఎం.శ్రీలత 9.5, ఎం.వర్షిణి 9.3, ఎం.శృతి 9.3, ఎస్.అనూష 9.3, కె.సాత్విక 9.3, కె.దీక్షిత 9.2, జె.పూజిత 9.2, హెచ్.స్వాతి 9.2, ఎస్.వైష్ణవి 9.2, వి.దీపిక, రేవతి, హరికా, స్ఫూర్తి, హరిత 9.0జీపీఏ సాధించారని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. మండల పరిధిలో కేతిరెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో సిరిసంపద 9.3, సంజన 9.2 జీపీఏ సాధించారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

షాద్‌నగర్: విద్యార్థులు చదువుల్లో రాణించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కమల మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి జీవితంలో డిగ్రీ విద్య అనేది ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో ముందుసాగితే అనుకున్న లక్ష్యాన్ని సులభంగా సాధించగలుగుతారన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరుణమ్మను గెలిపించాలి

కొందుర్గు: మోదీ ప్రధాని అయితేనే దేశానికి రక్షణ అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ నాయకులు మంగళవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట, చౌదరిగూడ గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలచారి మాట్లాడుతూ.. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అరుణమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: బీజేపీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లేమామిడి, నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల, లింగంధన, కాకునూర్, కేశంపేట గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అజీజ్‌నగర్ సమీపంలో గల ఓ వ్యవసాయ క్షేత్రంలో రాజేంద్రనగర్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. రాజేంద్రనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1991–92 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 35 మందికి గాను 32 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని సంతోషాన్ని పంచుకున్నారు. వివిధ హోదాల్లో, వృత్తుల్లో ఉన్నవారు తమ తమ అభిప్రాయాలు తెలియపరిచారు.

ఫార్మసీ విద్యతో ఉజ్వల భవిష్యత్

జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

మొయినాబాద్‌రూరల్: ఫార్మసీ విద్యను అభ్యసించే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలో గల చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో 17వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్‌రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజంలో ఫార్మసీ విద్యకు ఎంతో విలువ ఉందన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రావు, కళాశాల మేనేజ్‌మెంట్ రమేశ్‌బాబు పుల్లా, ఎం.నర్సింహ్మారెడ్డి, ఎం.మధుసూదన్‌రెడ్డి, సూర్యాపేట వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్, భువనగిరి ఫార్మసీ కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కె.సతీశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఆదర్శ' విద్యార్థులు

పదిలో మెరిసిన ఆణిముత్యాలు
- మండలంలో 88శాతం ఉత్తీర్ణత
- 10జీపీఏ సాధించిన ఇద్దరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు


సాయి గాయత్రి (9.8), ఆదర్శ పాఠశాల, చేవెళ్ల


వర్షిత (9.8), ఆదర్శ పాఠశాల, చేవెళ్ల


శ్రీవాణి (9.7), ఆదర్శ పాఠశాల, చేవెళ్ల


భార్గవి (9.7), ఆదర్శ పాఠశాల, చేవెళ్ల


మధుప్రియ (9.7), శంకర్‌పల్లి, ఆదర్శపాఠశాల


మధువర్ధన్ (9.7), ఆదర్శ పాఠశాల, చేవెళ్ల



చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ టీనావతి, అధ్యాపకులు

చేవెళ్ల: పదో తరగతి ఫలితాల్లో చేవెళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మండలంలోని 18 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 511 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 451 మంది విద్యార్థులు పాసై 88శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణతశాతం 8శాతం పెరిగింది కానీ వందశాతం ఫలితాలు సాధించిన పాఠశాలలు ఒక్కటి కూడా లేకుండా పోయాయి. గతేడాది ఐదు ప్రభుత్వ పాఠశాలలో వందశాతం ఫలితాలు వచ్చాయి. మండలంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల చేవెళ్ల గురుకుల పాఠశాల 99శాతం ఉత్తీర్ణతతో మొదటిస్థానంలో ఉండగా, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు 97శాతం ఉత్తీర్ణతతో రెండోస్థానం, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆలూరు, గుండాల, తంగడపల్లి, ఊరేళ్ల పాఠశాలలు 94శాతం ఉత్తీర్ణతతో మూడో స్థానంలో నిలిచింది. మండలంలోని ఆదర్శ పాఠశాల చేవెళ్లలో ఇద్దరు విద్యార్థులు ఓగ్గ జోత్స్న, సాయి మనోజ్ఞలు 10జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు. మండలంలోనే అన్ని పాఠశాలలకంటే వీరే టాపర్లుగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపాల్ టీనావతి తెలిపారు. పాఠశాలలో మొత్తం 100 మంది విద్యార్థులకు 97 మంది పాసై 97శాతం ఉత్తీర్ణతతో ఆదర్శ పాఠశాల ముందంజలో నిలిచిందని చెప్పారు. విద్యార్థులను పాఠశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

శంకర్‌పల్లి మండలంలో 81శాతం ఉత్తీర్ణత

మండలంలోని మొత్తం 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా ఇందులో 634 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 516మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 81శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో వందశాతం ఫలితాలు సాధించిన టంగటూరు పాఠశాల మొదటిస్థానంలో నిలిచింది. శంకర్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల 97శాతంతో రెండోస్థానంలో నిలువగా 95శాతంతో శంకర్‌పల్లి ఆదర్శ పాఠశాల మూడో స్థానంలో నిలిచింది.

కొందుర్గు కేజీబీవీలో 100%

కొందుర్గు: కొందుర్గు కేజీబీవీ విద్యార్థులు 50 మంది పరీక్ష రాయగా 50 మంది ఉతీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన సాయిపూజ, మానస ఇద్దరు 9.2 గ్రేడ్ సాధించి టాపర్లుగా నిలిచారు. అయితే కొందుర్గు గురుకుల పాఠశాల విద్యార్థి ఎం.వరుణ్ 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచారు. లోకేశ్, 9.8 జీపీఏ సాధించారు. జెడ్పీ హెచ్‌ఎస్ కొందుర్గు విద్యార్థి విజయ్‌కుమార్ 9.5 సాధించారు.

జిల్లేడ్ చౌదరిగూడ మండల టాపర్‌గా సంతోష్

మండలంలోని చౌదరిగూడ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి సంతోష్ 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా చౌదరిగూడ కేజీబీవీ విద్యార్థి లక్ష్మి ప్రసన్న 9.5, జెడ్పీహెచ్‌ఎస్ నర్సింలు 9.5 గ్రేడ్ సాధించి మండలంలో ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.


లోకేష్(9.8), గురుకులం, కొందుర్గు


సంతోష్(9.7), జెడ్పీహెచ్‌ఎస్, చౌదరిగూడ

గురుకుల విద్యార్థుల ప్రతిభ


ఎం.జశ్వంత్ (9.7), గురుకులం, చిలుకూరు


కె.గణేశ్ (9.7), గురుకులం, చిలుకూరు


పి.శ్రీశాంత్ (9.5), గురుకులం, చిలుకూరు


ఎ.సుశాంత్ (9.5), గురుకులం, చిలుకూరు


పి.స్పందన (9.5), గురుకులం, శంకర్‌పల్లి


ఎ.నిహారిక (9.5), గురుకులం, శంకర్‌పల్లి

మొయినాబాద్: మండలంలోని చిలుకూరు గురుకుల పాఠశాల 94శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 73 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఎం. జశ్వంత్, కె.గణేశ్ 9.7 జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు. పి.శ్రీశాంత్, ఎ.సుశాంత్ 9.5 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అదే విధంగా మొయినాబాద్‌లోని శంకర్‌పల్లి బాలికల గురుకుల పాఠశాల 97 శాతం ఉత్తీర్ణత సాధించింది.78 మంది విద్యార్థినులకు 96 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో పి.స్పందన, ఎ.నిహారిక 9.5 జీపీఏ సాధించారు.

మొయినాబాద్‌లో 77.7% ఉత్తీర్ణత

మొయినాబాద్: మండలంలో పదో తరగతి ఫలితాల్లో 77.7శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో అమ్డాపూర్ పాఠశాల అత్యధికంగా 95శాతం ఉత్తీర్ణత సాధించగా చిన్న మంగళారం పాఠశాల 89 శాతం, తోలుకట్ట పాఠశాల అత్యల్పంగా 48 శాతం ఉత్తీర్ణత సాధించింది. చందానగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.మానస 9.5 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచింది. కేతిరెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.సిరిసంపద 9.3 జీపీఏ సాధించింది. పెద్దమంగళారం, కేతిరెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన శిరీన్, టి.సంజీవ 9.2జీపీఏ సాధించారు.


బి.మానస, (9.5), చందానగర్

షాబాద్‌లో 73% ఉత్తీర్ణత

షాబాద్: మండలంలో 73శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ తెలిపారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మండలంలో 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ పాఠశాల, ఒక కేజీబీవీలో మొత్తం 423 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 311 మంది విద్యార్థులు పాసయ్యారు. రేగడిదోస్వాడ ఉన్నత పాఠశాల, షాబాద్‌లోని కేజీబీవీలు మొదటి స్థానంలో నిలిచాయి. కేజీబీవీకి చెందిన ఎ.అనూష 9.5జీపీఏ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, మోడల్ పాఠశాలకు చెందిన కే.నవనీత, హైతాబాద్ పాఠశాలకు చెందిన సి.స్వాతి, శ్రీతిక, 9.3 జీపీఏ సాధించి రెండోస్థానంలో నిలవగా, రేగడిదోస్వాడ పాఠశాలకు చెందిన హజుమేరిబేగం 9.2 జీపీఏ సాధించి మూడోస్థానంలో నిలిచినట్లు చెప్పారు.


ఎ.అనూష (9.5), కేజీబీవీ, షాబాద్

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా..

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించారు. కమ్మదనం గురుకుల బాలికల పాఠశాలలో మేఘనగౌడ్ 9.8 జీపీఏ, సాయిదీప్తి 9.8 జీపీఏ, నందిని 9.7 జీపీఏ, ప్రణీత 9.5 జీపీఏ, శ్రావ్య 9.3 జీపీఏ, అను 9.3 జీపీఏ, సుప్రియ 9.3 జీపీఏ, శ్రావణి 9.3 జీపీఏ, మేఘన 9.2 జీపీఏ, శివాణి 9.2 జీపీఏ, స్పందన 9.2 జీపీఏ, షణ్ముఖప్రియ 9 జీపీఏ సాధించారు. చించోడ్ జెడ్పీహెచ్‌ఎస్‌లో మల్లీశ్వరి 9.3 జీపీఏ, అక్షిత 9.2 జీపీఏ సాధించారు. బూర్గుల జెడ్పీహెచ్‌ఎస్‌లో చంద్రశేఖర్ 9.8 జీపీఏ, మొగిలిగిద్ద జెడ్పీహెచ్‌ఎస్‌లో నిఖిత 9.5 జీపీఏను సాధించారు. మొగిలిగిద్ద కేజీబీవీలో కల్యాణి 8 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.


మేఘనగౌడ్ (9.8), గురుకులం, కమ్మదనం


సాయిదీప్తి (9.8), గురుకులం, కమ్మదనం


నందిని (9.7), గురుకులం, కమ్మదనం


ప్రణీత (9.5), గురుకులం, కమ్మదనం


మల్లీశ్వరి (9.3), చించోడ్, జెడ్పీహెచ్‌ఎస్


అక్షిత (9.2), చించోడ్, జెడ్పీహెచ్‌ఎస్


చంద్రశేఖర్ (9.8), జెడ్పీహెచ్‌ఎస్, బూర్గుల


నిఖిత (9.5), జెడ్పీ హెచ్‌ఎస్, మొగిలిగిద్ద

కేశంపేట మండలంలో 79% ఉత్తీర్ణత


వైష్ణవి(9.8), జెడ్పీ హెచ్‌ఎస్, కొత్తపేట


కార్తీక్(9.8), జెడ్పీ హెచ్‌ఎస్, కేశంపేట

కేశంపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 79.9 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల పరిధిలోని కేశంపేట, కొత్తపేట, పాపిరెడ్డిగూడ, నిర్దవెల్లి, కాకునూర్, ఎక్లాస్‌ఖాన్‌పేట, వేములనర్వ, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో ఉన్న పాఠశాలలతో పాటు కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో మొత్తం 454 మందికి గాను 363 మంది విద్యార్థులు పాసై 79.9శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల స్థాయిలో కేశంపేట పాఠశాలకు చెందిన కార్తీక్, అంజలి, కొత్తపేట పాఠశాల నుంచి వైష్ణవి, పాపిరెడ్డిగూడ పాఠశాల నుంచి లక్ష్మీశ్రీను, గురుకుల పాఠశాల నుంచి వేణుగోపాల్, హరికేశ్‌రెడ్డిలు 9.8 జీపీలను సాధించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


నాగులపల్లి మాజీ సర్పంచ్, నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎలికట్ట గ్రామానికి చెందిన సుమారు 30 మంది బీజేపీ నేతలు, నాగులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోడల నర్సింలు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలమూరు ఎంపీగా చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, పాండుగౌడ్, రాములుగౌడ్, చౌడాపురం మల్లయ్య, భీమయ్య, కావలి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న డీకే అరుణ

షాద్‌నగర్: పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య నేతృత్వంలో మంగళవారం మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రవికుమార్, మల్లేశ్, ప్రభాకర్, యాదగిరి, సత్యనారాయణ, శరత్, అభిలాశ్, చంద్రకాంత్, కావలి రాజు ఉన్నారు. వీరికి మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో డీకే అరుణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, శ్యాంసుందర్, రంగన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి


షాబాద్‌లో ఎన్నికల ప్రచారం

షాబాద్: మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానంలో అత్యధిక మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసగించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, నరేశ్, రాజేశ్, వినయ్, వెంకట్‌రామ్‌రెడ్డి, మహేందర్, నవీన్, రమేశ్, రాజు, నరేశ్, సాయి తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

షాబాద్: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, ఎన్. రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, గోపిగడ్డ, పోలారం, పోలారం తండా, ఎర్రోనిగూడ, సీతారాంపూర్, పోతుగల్, పోతుగల్‌తండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నయ్య, నర్సింహులు, ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మల్లేశ్, సహకార సంఘం వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, మండల మహిళా అధ్యక్షురాలు అశ్విణి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటేలా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి నక్కలపల్లి గౌరీ సతీశ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలో గల చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మండల అధ్యక్షుడు మాణయ్య అధ్యక్షతన మండల బూత్ లెవల్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సతీశ్ పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు టిల్లు, అంతయ్య, మండల ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిపాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

షాబాద్: బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష అని, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, రాంచంద్రయ్య, యాదిరెడ్డి ఉన్నారు.

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి

గ్రామాల్లో జోరుగా బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నక్కలపల్లి, తోల్‌కట్ట, ఎత్‌మార్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రాంబాబు, జెడ్పీటీసీ శ్రీకాంత్, మండల బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు రేవంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోర శ్రీనివాస్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, శ్రీహరి, మాణిక్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, ఎత్‌మార్‌పల్లి ప్రవీణ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

చేవెళ్ల: చేవెళ్ల ఎంపీగా అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, ప్రభాకర్‌లు అన్నారు. మండలంలోని ఊరేళ్ల, మొండివాగు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.